# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# మంచి రాజులు, చెడ్డ రాజులు


వ్రాసిన వారు: Edward Hughes

విరించిన వారు: Lazarus

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen


కథ 23 నుండ 60


www.M1914.org

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


తెలుగు

Telugu

తన తండ్రియైన
హిజ్కియా మరణించిన
తరువాత అతని
కుమారుడైన మనష్షే
రాజయ్యాడు. అప్పుడు
అతని వయస్సు
కేవలము పన్నెండు
సంవత్సరములు.



1

యూదా రాజ్యమును
తాను యాభై అయిదు
సంవత్సరములు
పరిపాలిస్తానని
అతనికి తెలియదు.
రాజ్యమును చక్కగా
పరిపాలించుటకు
మనష్షేకు దేవుని
సహాయము అవసరం.



2


కాని మనష్షే దేవుని
పట్టించుకొనక ఆయన దృష్టికి
చెడుతనము జరిగించి మోషే
ద్వారా దేవుడు సెలవిచ్చిన
ప్రకారము ...
3


... "నీవు ఏ విగ్రహరూపమునైనను
చేసికొనకూడదు, వాటికి మ్రొక్కకూడదు
మరియు వాటిని సేవించకూడదు" అను
దేవుని ఆజ్ఞలకు వ్యతిరేఖముగా విగ్రహములను
నిలువబెట్టించి దేవుని మందిరములోనే
వాటికి బలిపీఠములను
కట్టించాడు.
4


మరియు అతడు శకునములను
వాడుక చేసి సోదెగాండ్రతో
సాంగత్యము చేశాడు. అతడు
ప్రజలను తప్పుదారి పట్టించి
తన కుమారులను సహితము
విగ్రహములకు
అర్పించాడు.
మనష్షే అవిధేయత
దేవునికి గొప్ప
కోపాన్ని
పుట్టించినది.
5


తన ప్రజలు అవిధేయత చూపినప్పుడు దేవుడు వారిని శిక్షిస్తాడు. సరిగ్గా
మనష్షేకు అతనిని అనుసరించిన ప్రజలకు అలాగే జరిగింది. దేవుడు
అష్షూరు సైన్యములను రప్పించగా వారు మనష్షేను గొలుసులతో
బంధించి బబులోను దేశమునకు చెరగొనిపోయారు.
6


మనష్షే తన శ్రమలో
దేవుని వేడుకొని
తన్నుతాను బహుగా
తగ్గించుకొని దేవునికి
మొఱ్ఱ పెట్టగా దేవుడు
అతని విన్నపమును
ఆలకించాడు.
7


దేవుడు మనష్షే ప్రార్థనను
ఆలకించి యెరూషలేమునకు
అతని రాజ్యములోనికి మరలా
తీసికొనివచ్చినప్పుడు యెహోవా
దేవుడై యున్నాడని అతడు
తెలుసుకొన్నాడు.
8


ఇప్పుడు మనష్షే పూర్తిగా మారిపోయిన ఒక నూతన వ్యక్తి. అతడు దేవుని మందిరములో ఉన్న విగ్రహమును యెరూషలేములో అన్య విగ్రహములన్నింటిని తీసివేయించి వాటిని నాశనము చేయించాడు.
9
దేవుని బలిపీఠమును బాగుచేయించి దానిపై దేవునికి కృతజ్ఞతా అర్పణలను అర్పించాడు. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను మాత్రమే సేవించుడని ప్రజలందరికి ఆజ్ఞయిచ్చాడు. మనష్షేలో ఎంతటి గొప్ప మార్పు!
10
మనష్షే మరణించగా అతని కుమారుడైన ఆమోను రాజయ్యాడు. కాని ఆమోను దేవుని దృష్టికి చెడుతనము జరిగించి విగ్రహములను పూజించాడు. తన తండ్రియైన మనష్షే గుణపడినట్లు దేవుని సన్నిధిలో పశ్చాత్తాప్తుడు కాకపోగా అంతకంతకు ద్రోహకార్యములను జరిగించుచు వచ్చాడు. అతని సేవకులు కుట్రచేసి అతని నగరులోనే అతనిని చంపివేశారు. ఆమోను రెండు సంవత్సరములు రాజ్యమును పరిపాలించాడు.
11
యోషీయా ఏలనారంభించినప్పుడు ఎనిమిదేండ్లవాడై యెరూషలేములో ముప్పదియొక సంవత్సరములు పరిపాలించాడు. అతడు దేవుని దృష్టికి యదార్థముగా ప్రవర్తించాడు. అతడు అన్యదేవతా విగ్రహములన్నింటిని పడగొట్టించి తుత్తునియలుగా గొట్టి చూర్ణము చేసి నాశనము చేశాడు.
12
అతడు పాడైన దేవుని మందిరమును బాగు చేయించాడు. మందిరమును బాగు చేయుచుండగా యాజకుడైన హిల్కీయాకు మోషే ద్వారా దేవుడు దయచేసిన ధర్మశాస్త్రము దొరికినది.
13
ధర్మశాస్త్రము చదివి వినిపించబడినప్పుడు తన బట్టలను చించుకొన్నాడు. తన పూర్వీకులు దేవునికి ఎంతటి భయంకరమైన అవిధేయత చూపారో యోషీయా తెలుసుకొన్నాడు.
14

హుల్దా అను ప్రవక్త్రి యోషీయాకు దేవుని సందేశాన్ని తెలియజేసింది-
"దేవుడు సెలవిచ్చునదేమనగా నన్ను విసర్జించినందున ఈ స్థలముమీదికి
గ్రంథమందు వ్రాయబడియున్న శాపములన్నింటిని రప్పించెదను; కాని
యోషీయా నా యెదుట తన్నుతాను
తగ్గించుకొనినందున అతని
బ్రదుకు దినములలో నేను
కీడును రప్పించను."



15

ప్రజలను తనయొద్దకు మరలా తెచ్చుటకు దేవుడు యోషీయాకు సహాయము
చేశాడు. ఒక దినమున యుద్ధములో శత్రువులు బాణములు వేయుట వలన
అతడు గాయపడి యెరూషలేముకు రథము
మీద తేబడి అక్కడ చనిపోయాడు.
ప్రజలు అతని గురించి
దుఃఖించి గాయకులందరూ
ప్రలాపవాక్యములతో
అతని గూర్చి పలికారు.



16



ఈ భూరాజ్యములన్నియు
గతించిన తరువాత
ఇశ్రాయేలు దేశమును
ఒక రాజు పరిపాలిస్తాడు.
ఆయన పేరు రాజులకు
రాజు ప్రభువులకు ప్రభువు.

17



యేసుక్రీస్తు ప్రభువు మొదట
వచ్చినప్పుడు తిరస్కరించబడి
సిలువవేయబడ్డాడు. కాని
రెండవసారి వచ్చినప్పుడు
ఆయన ఇశ్రాయేలు
దేశమునకు మాత్రమే గాక
సర్వలోకమునకు రాజుగా
ఉంటాడు.

18

మంచి రాజులు, చెడ్డ రాజులు

ఈ కథను మనము బైబిలులో

**2** దినవృత్తాంతములు **33-36** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యేహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!